# ఒడిలో సుందరి

రైల్వేస్టేషన్‌లో కొచ్చిన సుందరం ఆత్రుతగా ప్లాట్ ఫారంలోకి చూశేడు. తనెక్కాల్సిన ట్రయిన్ ఇంకా బయలు దేరక పోవడంతో "హమ్మయ్య" అని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు. టైం ఏడున్నరవుతూంది. విశాఖపట్నం నుండి విజయవాడ వెళ్ళే పాసింజర్ ప్లాట్ ఫారం నెంబర్ ఫోర్ లోంచి బయలు దేరడానికి సిద్ధంగా వుంది.

ఇంకా సిగ్నల్ ఇవ్వక పోవడంతో తాపీగా నడుచుకుంటూ వొచ్చి ట్రయిన్ ముందు నిలబడ్డాడు. పక్కన కిల్లీ షాపులో 'గోల్డ్ ఫ్లేక్' సిగరెట్ ప్యాక్ ఒకటి కొని సిగరెట్టు ఒకటి వెలిగించాడు సుందరం.

సుందరం వైజాగ్‌లో వుద్యోగం చేస్తున్నాడు. పెళ్ళి కాలేదింకా. వయస్సు ఇరవై రెండే కావడంతో అతనికా తొందర లేదు. అతనిది అన్నవరం. రోజూ అన్నవరం నుంచి వైజాగ్‌కి 'అప్పన్ డౌన్' చేస్తాడు.

ఆ రోజు ప్రయాణీకుల రద్దీ అంతగా లేదు. అందులోనూ శీతాకాలం అది. ప్లాట్ ఫారంలో ప్రయాణీకులు ఎక్కువలేరు. ఉన్న కొద్ది మందైనా చలికి లోపల కూర్చున్నారు. పావు తక్కువ ఎనిమిదవుతుండగా సిగ్నల్ పడింది.

గార్డు జెండా వూపడంతో— కాలుస్తున్న సిగరెట్ సగంలో పారేసి ట్రయిన్ ఎక్కాడు సుందరం. అతనెక్కిన కంపార్ట్‌మెంట్‌లో జనం పల్చగా వున్నారు. అతనికి విసుగేసింది. ఒంటరిగా ఆ బోగీలో ఎలా కూర్చోవాలో అర్థం కాలేదు.

ఎలాగో కిటికీ దగ్గర సీట్లో కూర్చున్నాడు. ట్రయిన్ విశాఖపట్నం స్టేషన్ నుంచి బయలు దేరింది. నెమ్మదిగా వేగం పుంజుకోవడంతో సుందరం కిటికీ లోంచి విశాఖ స్టీలు ప్లాంట్ వేపు చూడసాగాడు. దేదీప్యమాన్యంగా వెలుగులు విరజిమ్ముతున్న స్టీలు ప్లాంట్ 'లైటింగ్' దూరానికి చూడ ముచ్చటగా వుంది. అతనికా 'లైటింగ్' అంటే చాలా ఇష్టం. చూడ్డానికి భలే బాగుంటుంది.

సుందరం ఐ.టి.ఐ. పాసైయ్యాడు. ఐ.టి.ఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) సర్టిఫికెట్ పాసయ్యాక మొదట్లో స్టీలు ప్లాంట్‌లో జాబ్ కోసం తీవ్రంగా కృషి చేశాడు. లంచాల మడుగులో మునిగి పోయిన ప్లాంట్‌లో జాబ్ దొరకడం కష్టమని కొన్నేళ్ళు తిరిగాక గాని తెల్సుకోలేకపోయాడు. ఒక వైపు 'ఏజ్ బార్' అవుతూంది. ఉద్యోగం దొరకలేదు. ఇక దొరకదేమో అని నిరాశ నిస్పృహలతో కొట్టు మిట్టాడుతుండగా ఆకాశంలో ఆశాదీపంలా బి.హెచ్.పి.వి.లో 'ఎలక్ట్రీషియన్' పోస్టులు భర్తీ చేయడానికి సంస్థ అభ్యర్థుల్ని ఇంటర్వ్యూకి ఆహ్వానించింది.

అదృష్టవశాత్తూ సుందరానికి వెంటనే అందులో జాబ్ దొరికింది. కష్టాలు గట్టెక్కాయి. తనకొచ్చే జీతం ఇంటద్దెకీ, కుటుంబానికీ, ట్రయిన్ చార్జీలకు సరిపోతున్నాయి. అతనికీ రోజూ 'అప్పన్ డౌన్' చేయడం కష్టంగా ఉన్నా— బి.హెచ్.పి.వి. వాళ్ళు క్వార్టర్ ఎలాట్ చేశాక అందులోకి కుటుంబంతో సహా షిఫ్ట్ చేయాలనుకుంటున్నాడు. ఇలాగైతే ఇంటద్దె, ట్రావెలింగ్ చార్జీలు కలిసి వస్తాయి.

"శనక్కాయలు... వేరు శనక్కాయలు... వేడి ... వేడి...: శనక్కాయలు" ట్రయిన్‌లో వేరు శనక్కాయలు అమ్ముతున్న మనిషి గొంతువిని చప్పున ఆలోచనల నుండి తేరుకున్నాడు. కిటికీలోంచి చలి గాలి వీచడంతో తలుపు కిందకి దించి— వేరు శనక్కాయలు అమ్మే మనిషి కోసం ఎదురు చూడసాగాడు.

దువ్వాడ నుంచి వేరు శనక్కాయలు తట్టల్లో పోసుకుని వైజాగ్ వచ్చి అమ్ముతుంటారు ఆడాళ్ళు. ఆదీ ఈ టైంకి రోజూ— అమ్ముతుంటారు. దువ్వాడ రాగానే దిగిపోతారు.

సుందరం సిగరెట్ వెలిగించాడు మళ్ళీ. అది కాలుస్తూ ఆమె కోసం ఎదురు చూడసాగాడు. కాలుతున్న సిగరెట్ అయిపోవచ్చింది.

వేరు శనక్కాయలు అమ్ముతున్న ఆడమనిషి దగ్గరకు రాగానే సుందరం సిగరెట్ పారేశాడు. ఆమె వేపు చూసి చూడగానే మెరుపు తీగ మెరిసినట్లయింది.

"వయసు మళ్ళింది" అనుకున్నాడు గాని ఇంత యవ్వనంలో ఉండి పిటపిట లాడుతుంది అనుకోలేదు. తదేకంగా ఆమెనే కన్నార్పకుండా చూస్తుండిపోయాడొక్క క్షణం సుందరం.

వేరు శనక్కాయలు అమ్ముతున్న ఆమె.

"ఏటి బాబు' శనక్కాయలు కావాలా? వద్దా?" అంది ఆమె అవేమీ పట్టించుకోకుండా. ఆమెకన్నీ మామూలే! ట్రయిన్‌లో ఆమెకిలాంటి అనుభవాలెన్నో. కొంతమందయితే తాకడానికి ప్రయత్నించడం, దొంగచాటుగా జాకెటు లోకి చూడ్డం— అయినా ఆమె పట్టించుకోదు. "వ్యాపారం దగ్గర అలాంటివన్నీ వదిలేయాలి" అని వాళ్ళమ్మ చెప్పింది.

"వేడిగా వున్నాయా?" అన్నాడు జారి పైట లోంచి అర్థ చంద్రాకారంలో పచ్చగా— ఊరిస్తూ— ఉబికి కనిపిస్తున్న ఆమె కన్నెపొంగుల్ని చూస్తూ.

"పట్టుకుంటే తెలుస్తాది! వేడిగా వున్నాయో లేదో" అంది పైట సర్దుకోకుండా. కంపార్ట్‌మెంట్‌లో — అందులోనూ ఆ సీట్లో తామిద్దరమే ఉన్నామని భయం కూడా లేదు ఆమెలో నమ్మకైనా!

"ఏవీ! రుచి చూస్తాను. ఇవ్వు" అన్నాడు.

ఆమె తట్టలో వేడిగా వున్న వేరుశనక్కాయల్ని అతని చేతిలో గుప్పెడు పోసింది.

"అబ్బా! వేడిగా వున్నాయే?" అన్నాడు. అవి వేడిగా వుండడంతో జేబు రూమాలు సీట్లో పరిచి దాంట్లో పోసాడు. ఆమెకి అయిదు రూపాయలు కాగితం ఇచ్చి—

"నీ పేరు?" ఆసక్తిగా అడిగాడు.

"లక్ష్మి" అంది ఆమె.

లక్ష్మి కొంత చిల్లర తిరిగి ఇచ్చింది సుందరానికి.

లక్ష్మిది ఏ వూరో అడగబోతుండగా ఆమె లేచి వెళ్ళిపోయింది తట్టతో.

సుందరం వేరుశనక్కాయ పిక్క ఒక్కొక్కటి వొలుచుకు తింటున్నాడు. ఆ వేడిలో 'ఈ వేడి' ఎంత బాగుందో అనుకున్నాడు.

సుందరం వేరు శనక్కాయలు పూర్తిగా తినేసిన కొద్ది సేపటికి 'లక్ష్మి' వచ్చింది మళ్ళీ. అప్పుడే ప్రారంభమైనట్టుంది. వర్షం చిన్నగా చినుకులు పడసాగాయి. చలి ఉధృతమయింది.

"ఏం? మళ్ళీ వొచ్చావు?" అడిగాడు సుందరం.

"ఈవాళ బేరాలు ఏమీ లేవు" అంది ఉస్సూరుమంటూ అతనికెదురు సీట్లో కూర్చుని.

"పోనీలే! అవన్నీ నాకిచ్చేయ్! ఎంతకావాలో అడుగు ఇస్తాను" అన్నాడు సుందరం. అతనికి ఆ రోజే జీతం అందింది. జేబులో డబ్బులు పుష్కలంగా వున్నాయి.

లక్ష్మి ఆశ్చర్యపోయింది ఒకింత. పిచ్చివాడ్ని చూసినట్టు చూసింది ఒక్కక్షణం. ఇవన్నీ సుందరం ఒక్కడే తినేస్తాడనుకుంది. అందుకే అలా చూసింది.

దానికి సుందరం నవ్వేస్తూ అన్నాడు.

"మా ఇంట్లో వేరశనక్కాయలు అంటే పడి చస్తారు. అందుకే నీ దగ్గర మొత్తం కొంటున్నాను" అన్నాడు. ఆమె నవ్వింది. ఆమె వొంటి మీద లంగా, వోణీ, బ్లాక్ బ్లౌజ్ తప్ప ఇంకేమీ లేనట్టుంది.

నవ్వుటి పెదవులు, కవ్వించే వాళ్ళు, సొగసైన

భీసెట్టి శ్రీనివాసరావు

కళ్ళు, శంఖంలాంటి మెడ, మాఫిత్‌లాంటి పెద వులు, పచ్చగా బలంగా పెరిగిన తొడలు తదేకంగా చూస్తుంటే సుందరంలో ఆవేశం ఉధృతమవ సాగింది.

వేరు శనక్కాయలకి ఇరవై రూపాయలిచ్చి అన్నీ కొనేశాడు. లక్ష్మికి ఆనందంగా ఉంది. రోజూ అర్ధ రూపాయి, అమ్మేది గాని, అంతకంటే ఎక్కు వకి ఏనాడూ అమ్మలేరు. అలాంటిది ఆ రోజు సుందరకు ఇరవై రూపాయలిచ్చి మొత్తం కొనేయ డంతో ఆమె మహానందం పడిపోయింది.

వర్షం పెద్ద దవడంతో ఆమె అక్కడ్నుంచి కదలలేరు. సుందరం, లక్ష్మితో ఏ మాట్లాడాలో తెలీక బోర్‌గా అనిపించడంతో సిగరెట్ ముట్టిం చాడు మరోసారి.

సిగరెట్ వెలిగించాక, అగ్గిపుల్ల పక్కన పడేశాడు. అది కాస్త ఆమె లంగా మీద పడింది. అంతే! ఆమె కెవ్వున కేక పెట్టింది— ''బాబాయ్! నా లంగా'' అని.

లంగా దులుపుకుంది. లంగాలో అగ్గిపుల్ల ఎక్కడి పడిందో అన్న భయంతో. అప్పుడు ఆమె మెత్తని దూది పింజలాంటి శరీరం అతనికి తగలగానే నరాలు జివ్వుమన్నాయి. రక్తం వేడెక్కింది. కాలుస్తున్న సిగ రెట్‌ని పక్కన పారేసి ఆమె నడుముచుట్టూ చేతులు వేసి దగ్గరకు లాక్కున్నాడు.

ఆమె అభ్యంతరం చెప్పలేదు.

యవ్వనంలో ఉన్న ఆడపిల్లను దగ్గరకు తీసుకోవ డమే గొప్ప. ధైర్యం చేశాక ఏ ఆడపిల్లయినా కాదం టుంది అనుకోవడం పొరపాటే! లక్ష్మి లతలా అతన్ని అల్లుకుపోయింది. ఇద్దరి శరీరాలు వయసు వేడిలో ఉండి దానికోసం ఒకటే పోటీ పడుతున్నాయి.

వోణీ మెల్లగా ఆమె నుండి వేరయ్యింది. కంపార్ట్ మెంట్‌లో జనం పల్చగా వున్నారు. ఉన్న జనం అయి నా తామున్న వేపు రారని అతనికి తెలుసు. ధైర్యంగా తన క్కావలసింది ఆమెలో వెతకసాగాడు.

సుతి మెత్తని స్థనాలను సునితంగా స్పృశించాడు. తీయగా మూల్గింది. జాకెట్ హుక్స్ విప్పి ఆమె శరీరం నుండి దాన్ని వేరు చేయగానే స్వేచ్ఛగా విడివడ్డాయి ఆమె ఎత్తయిన స్థనాలు.

సుందరం వాటిని కసిదీరా నలపెయ్యసాగాడు. ఆమె ఆనందంతో పరవశించి పోసాగింది. పెదాలను కసిగా కొరికాడు. ''అబ్బా'' అంది సుతిమెత్తని బాధ తో. చిట్లిన పెదవిలోంచి రక్తం వచ్చింది.

పచ్చగా— బలంగా పెరిగిన బంగారు రంగులో పోతపోసినట్టున్న తొడలు లంగా పైపైకి జరిపిన కొద్దీ దర్శనమిస్తున్నాయి. అతనిలో ఆవేశం లావాలా ఉప్పొం గుతుంది. ఆ కంపార్ట్‌మెంట్‌లో ఎవరూ లేరన్న ధైర్యం వాళ్ళ ధైర్యానికి ఊపిరి పోస్తోంది.



అతన్ని ప్రోత్సహిస్తూ పెనవేసుకుపోయింది లక్ష్మి.

''అబ్బా!'' అంది లక్ష్మి.

ఆమె నరనరాన సెగలు రేగినట్టవ్వడంతో. ఆ తర్వాత ఏం జరిగిందో గాని సుందరానికి తెలీలేదు. దువ్వాడలో రైలు ఆగాక ఆమె దిగి వెళ్ళిపోయింది.

★★★★★★

అన్నవరం స్టేషన్‌లో రైలు ఆగిందని తెలుసుకున్న సుందరం దిగాడు. ఆతృతగా తమకొన్న వేరు శనక్కా యలను పట్టుకుని తిన్నగా ఇంటికేసి దారి తీశాడు. అతనికి ఇందాక జరిగింది గుర్తొచ్చాక సన్నగా నవ్వు కున్నాడు తనెంతో గొప్ప విజయం సాధించినట్లు.

ఇంటికొచ్చాక అందరికీ వేరు శనక్కాయలు పంచి బట్టలు విప్పుకోబోతుండగా జేబు తడిమి చూసుకుని హతాశుడయ్యాడు.

అంతే! బరువుగా ఉండాల్సిన జేబు ఖాళీగా కనిపిం చింది. గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. అతని మెదడు మొద్దుబారి పోయింది.

అప్పుడే అక్కడికొచ్చింది సుందరం తల్లి.

''బాబూ! సుందరం! ఈవాళ నీకు జీతాలు అందే రోజు కదా? జీతం అందిందా?'' అని అడిగింది సుందరం తల్లి.

బిత్తరపోయాడు సుందరం.

జేబులు ఎంత వెతికినా తనకందిన జీతం డబ్బు ఎంతకీ కనిపించకపోయేసరికి— ''ఇది వేర శనక్కా యల పిల్లపనే'' అయ్యుంటుందని తెలిశాక— అక్కడే నిలబడి తన సమాధానం కోసం నిరీక్షిస్తున్న తల్లికి ఏం సమాధానం చెప్పాలో తెలీక బిక్క మొహంతో చూస్తుండిపోయాడు సుందరం.

□■